Estd. 1938

# ఆంధ్రప్రభ

Andhraprabha Journalism first!

తెలంగాణ • ఆంధ్రప్రదేశ్

స్మార్ట్ ఎడిషన్

గురువారం 26-10-2023

After Noon 2pm



# అతడే.. ఓ సైన్యం!

ఏమాత్రం పొగరాదు.. శబ్దం వెలువడదు.. విస్ఫోటనంతో భూకంపం వచ్చి అల్లల్లాడాల్సిందే! అయితే, అది బాంబు కాదు.. రాజకీయ ఎత్తుగడ! ప్రత్యర్థులకు దిమ్మదిరగాల్సిందే... కోలుకునేలోపు జరిగిన అపార నష్టాన్ని కూడా అంచనా వేయలేని పరిస్థితి వారిది! దాని వ్యూహ నిర్మాత మూడక్షరాల సంక్షిప్త నామ స్వరూపం

**కేసీఆర్!**

## సకల జనుల సంక్షేమవాది

- మెరుపు వేగం.. ఉరమని విస్ఫోటనం
- అమూలాగ్ర సమస్యాన్వేషి.. మౌనమే ఓ ఎత్తుగడ
- కాకలుతీరిన యోధాను యోధులకే గుగ్గురువు!

2లో..

ఆయన మౌనం వహించాడంటేనే వణుకు మొదలవుతుంది... అది దీర్ఘకాలం సాగిందంటే తుపాను ముందు ప్రశాంతతే!

ఎన్నికల వేళ... ప్రస్తుతం ప్రత్యర్థి పార్టీలు నానా హంగామా చేస్తున్నాయి. చేరికల హడావుడికి తెరలేపాయి. చోటామోటా నేతలను చేర్చుకుని భూమి బద్దలైపోయినట్టు బిల్డప్ ఇస్తున్నాయి.. అలాంటి ఉడుత ఊపులకు కేసీఆర్ ఏమాత్రం అనకడు, బెణకడు అన్నట్టు వ్యవహరిస్తూ గంబీరంగా ముందుకు సాగుతున్నారు.



4లో..

## టికెట్ రేసులోనే.. ఫైటింగ్

అందోల్ బీజేపీలో త్రిముఖ పోటీ

- బాబు మోహన్‌కు మొదటి జాబితాలో దక్కని చాన్స్
- తీవ్రంగా ప్రయత్నిస్తున్న ఆయన కొడుకు ఉదయ్
- టికెట్ తనకే వస్తుందంటున్న జెడ్పీ మాజీ చైర్మన్ బాలయ్య
- అందోల్ బీజేపీలో కొనసాగుతున్న వర్గ పోరు
- ఎటు తేల్చని బీజేపీ అధిష్టానం

అందోలు నియోజకవర్గ బీజేపీ టికెట్టు కోసం తండ్రీకొడుకులు పోటీ పడడం స్థానికంగా చర్చనీయాంశమైంది. మొదటి విడతలో బాబూమోహన్‌కు టికెట్ దక్కలేదు. టికెట్ల కేటాయింపు సమయం నుంచి తన కుమారుడిని ఆయన రాజకీయాలకు దూరంగా ఉంచినట్టు ప్రచారం జరుగుతోంది.

- ఉమ్మడి మెదక్ బ్యూరో, (ప్రభ న్యూస్)



4లో..

## కర్నాటకలో.. మృత్యుఘోష

13 మంది దుర్మరణం

- చిక్‌బళ్లాపూర్‌లో ఘోర ప్రమాదం
- ముగ్గురు మహిళలు.. ఓ చిన్నారి
- ట్యాంకర్‌ను ఢీకొట్టిన సుమో
- మృతులందరూ ఏపీ వలస జీవులే
- పొగమంచుతోనే యాక్సిడెంట్ జరిగిందన్న పోలీసులు

కర్నాటకలోని చిక్ బళ్లాపూర్‌లో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది చనిపోయారు. విగత జీవులంతా శ్రీసత్య సాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన వారు. వీరంతా వలస కూలీలని పోలీసులు తెలిపారు. దసరా పండుగకు సొంతూళ్లకు వచ్చి, తిరిగి బెంగళూరు వెళ్తున్న వీరిని పొగమంచు రూపంలో మృత్యువు కాటేసింది. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఒక బాలుడున్నారు. కాగా, వీరిలో సాప్టవేర్ ఉద్యోగులూ ఉన్నారని పోలీసులు చెబుతున్నారు.

## వైనాట్ 175?

నేటి నుంచి వైసీపీ బస్సు యాత్ర

- సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ప్రజల్లోకి
- ఉత్తరాంధ్రలో ప్రారంభం కానున్న యాత్ర
- రోజు మూడు ప్రాంతాల్లో సభలకు ప్లాన్

2లో..






## జంపింగ్స్ కలవరం

అన్ని పార్టీలకూ ఇదే తలనొప్పి

4లో..

- గంట గంటకూ మారుతున్న తెలంగాణ రాజకీయాలు
- దూరమైన ఉద్యమకారులు మళ్లీ సొంతింటికి
- కాంగ్రెస్ గూటికి కోమటిరెడ్డి రాజగోపాల్
- బీజేపీకి వరుస షాక్‌లు.. కాంగ్రెస్‌లోకి పెరిగిన వలసలు

తెలంగాణ రాజకీయాలు అంతకంతకూ వేడెక్కుతున్నాయి. రాష్ట్రంలో పరిణామాలు మారిపోతున్నాయి. అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీల్లో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అందరికంటే ముందు అభ్యర్థులను ప్రకటించి.. బీ-ఫామ్‌లు కూడా ఇచ్చేసి, మేనిఫెస్టో ప్రకటించింది బీఆర్ఎస్ పార్టీ. ఆ తర్వాత హుస్నాబాద్ నుంచి ఎన్నికల ప్రచారానికి గులాబీ బాస్, సీఎం కేసీఆర్ శంఖారావం పూరించారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్తూనే, బహిరంగసభలు నిర్వహించింది కాంగ్రెస్ పార్టీ. రెండో విడత బస్సు యాత్రకు సమాయత్తమైంది. మొదటి జాబితాను రిలీజ్ చేసిన హస్తం.. ఒకటి రెండు రోజుల్లో రెండో విడత జాబితా ప్రకటనకు రంగం సిద్ధం చేస్తోంది. ఇక బీజేపీ కూడా తొలి జాబితాను విడుదల చేసింది. అయితే.. ఇందులో సీనియర్లు, ఆశావహుల పేర్లు లేకపోవడం పలు అనుమానాలు, అంతకుమించి ఊహాగానాలు పుకార్లు షికారు చేస్తున్నాయి.

## వారిని కంట్రోల్ చేయండి

ఎన్నికల నియామావళి ఉల్లంఘిస్తున్నారు

- ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు
- ఢిల్లీలో మీడియాకు వివరాలు వెల్లడించిన రేవంత్, ఉత్తమ్
- డీజీపీ అంజనీకుమార్, సీనియర్ ఐపీఎస్ స్టీఫెన్‌ని బదిలీ చేయాలి
- రిటైర్డ్ అధికారులు ప్రైవేటు ఆర్మీలా వ్యవహరిస్తున్నారని కంప్లెయింట్



ఎన్నికల నియామావళిని బీఆర్ఎస్ ఉల్లంఘిస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ విషయమై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్టుగా కాంగ్రెస్ నేతలు చెప్పారు. గురువారం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పార్టీ నేతలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ కు మద్దతిస్తున్న అధికారులకు ఎన్నికల విధులు అప్పగించవద్దని కోరినట్టుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ పథకాల్లో ఇచ్చే డబ్బు ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే ఇవ్వాలన్నారు. అధికారిక భవనాల్లో రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలని ఈసీని కోరినట్టుగా ఉత్తమ్ చెప్పారు.

- ఓ ఉన్మాది ఘాతుకం

## అమెరికాలో ఊచకోత

22 మంది మృతి.. 60 మంది ఆస్పత్రిపాలు

4లో..

అమెరికాలో ఓ ఉన్మాది చెలరేగిపోయాడు. కాల్పులకు తెగబడ్డాడు. కనిపించినోళ్లను కనిపించినట్టు తుపాకీతో కాల్చాడు. 22 మంది అమాయక జనం పిట్టల్లా రాలిపోయారు. మరో 60 మంది తీవ్రగాయాలతో తల్లడిల్లుతున్నారు. అమెరికాలోని మైనే లెవిస్టన్‌లో ఈ ఘాతుకం జరిగింది.